# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 04-01-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-01-04 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-01-05 | 2022-01-06 | 2022-01-07 | 2022-01-08 | 2022-01-09 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 28.3 | 28.4 | 28.5 | 28.6 | 28.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 18.9 | 18.6 | 18.8 | 18.5 | 18.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 90 | 89 | 89 | 88 | 90 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 59 | 58 | 59 | 57 | 60 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 5.0 | 6.0 | 6.0 | 8.0 | 8.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 50 | 50 | 50 | 50 | 90 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 2 | 3 | 3 | 5 | 5 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 28-29 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 18-19 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశనగలో రసం పీల్చు పురుగులు మరియు ఆల్ట్ర్నేరియా ఆకు మచ్చ తెగులు ఆశించవచ్చు. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. మరియు హెక్సాకొనజోల్ 2.0 మి.లీ. / లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | ప్రస్తుతం పూత దశలో ఉన్న వేరుశనగ పంటలో అంతరకృషి చేపట్టి ఎకరాకు 200 కిలోల చొ.న. జిప్సం యొక్క వరుసల మధ్య చాళ్లలో వేసుకోవాలి. |
| వరి | ప్రస్తుతం కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గుతున్నందున వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా బీమ్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| కంది | ప్రస్తుతం కందిలో కాయ తొలుచు పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. (లేదా) క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ./లీ. (లేదా) అసిఫేట్ 1.5 గ్రా. లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| నువ్వులు | ప్రస్తుతం నువ్వులు వేసుకోవడానికి సిద్ధపడుతున్న రైతులు వై. ఎల్. ఎం.- 66, వై. ఎల్. ఎం.- 17 మరియు శ్వేత వంటి రకాలను ఎన్నుకొని థైరామ్ (లేక) కాప్టాన్ 3 గ్రా./కిలో విత్తనానికి చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |
| బ్లాక్ గ్రామ్ | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మినుము పంటలో తెల్ల దోమ ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ట్రైజోఫాస్ @ 1.5 మి.లీ. (లేక) ప్రొఫెనోఫాస్ @ 1.5 మి.లీ. (లేక) డైమీథోయేట్ @ 2 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అపరాలలో కాయ తొలుచు పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) ఫ్లూబెండమయిడ్ 0.6 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |
| ఫింగర్ మిల్లెట్ | ప్రస్తుత వాతావరణం రాగిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మామిడి తోటలలో పూత రావడం ఆలస్యమయ్యే అవకాశం ఉన్నందున మల్టీ-కె 10 గ్రా./లీ. నీటికి చొ.న 20 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలి. |
| ఫీల్డ్ బీన్ | ప్రస్తుత వాతావరణం చిక్కుడు జాతి పంటలలో పేను బంక ఆశించడానికి అనుకూలం. నివారణగా డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించి ఉన్నందున ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కోరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## కోళ్లు ప్రత్యేక సలహా:

| కోళ్లు | కోళ్లు ప్రత్యేక సలహా |
|---|---|
| చికెన్ | ప్రస్తుతం రాత్రి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు తగ్గుతూ ఉన్నందున కోళ్ళ షెడ్లలో సాధారణ ఉష్ణోగ్రతలు ఉండేలా ఇన్ఫ్రా రెడ్ బల్బులు గాని కృత్రిమ ఇంకుబేటర్ల ద్వారా గాని సాధారణ ఉష్ణోగ్రతలను ఉండేలా చూసి కోళ్ళ షెడ్లలో సరైన గాలి, వెలుతురు సోకేలా చర్యలు తీసుకోవాలి. |